నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం 22 జనవరి 2024 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# సూళ్లూరుపేట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య- విజయసాయిరెడ్డి

**-గజ మాలతో విజయసాయి రెడ్డికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే గెలివేటి. నాయకులు**

**-విజయవంతమైన సామాజిక సాధికారక యాత్ర.**

**-నాయుడుపేట బజార్ వీధులు పోటెత్తిన వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు.**

**-వేలాది ప్రజల మధ్య సామాజిక సాధికారిక యాత్ర బహిరంగ సభ.**

**-మధ్యాహ్నం రెండు గంటల నుండి రాత్రి 7:30 వరకు సభలో పోటెత్తిన ప్రజలు**







**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సూళ్లూరుపేట నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కిలివేటి సంజీవయ్య పోటీ చేస్తారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డి ప్రకటించారు. ఆదివారం నాయుడుపేట పట్టణంలో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో జరిగిన సామాజిక సాధికార యాత్ర లో విజయ్ సాయి రెడ్డి పాల్గొన్నారు. ముందుగా నాయుడుపేట పట్టణంలోని పిచ్చిరెడ్డి తోపులో గల వినాయకుని గుడి లో రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. అనంతరం నియోజకవర్గ వైసిపి నాయకులు ఏర్పాటు చేసిన భారీ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు ర్యాలీ గా వినాయకుని గుడి నుండి బజారు వీధుల మీదుగా అంబేద్కర్ విగ్రహం వద్ద వరకు ర్యాలీ జరిగింది. ర్యాలీతో నాయుడుపేట పట్టణ పురవీధులు హోరెత్తాయి . అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభ కు చేరుకున్న విజయసాయిరెడ్డి

విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా కిలివేటి సంజీవయ్య ను సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రకటించినట్లు తెలియజేశారు.నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి పార్టీ విజయం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. అసమ్మతి నాయకులు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పార్టీ పరంగా చర్యలు తీసుకుంటామని సూచించారు. అసమతి నాయకులంతా వైసిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలను గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు. సులూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిని మార్చేదే లేదని బరిలో కిలివేటి సంజీవయ్య ఉంటాడని ఆయన చెప్పడంతో సంజీవయ్య వర్గంలో నూతన ఉత్సాహం ఏర్పడింది. రాబోవు ఎన్నికలలో నియోజకవర్గంలో 63 వేల కంటే ఎక్కువ మెజార్టీతో కిలివేటి సంజీవయ్యను గెలిపించి జగనన్నకు కానుకగా ఇవ్వాలని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కంటే సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవయ్యకు ముఖ్యమంత్రి వద్ద ప్రత్యేకమైన గుర్తింపు ఉందని ఆయన తెలిపారు. అవినీతికి తావులేని ఎమ్మెల్యేగా సంజీవయ్య పేరు తెచ్చుకున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో అనేక పార్టీలు జగనన్న పై ముక్కుముడిగా దాడి చేసి ఓడించాలని ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఒక్కొక్కరు కాదు అన్ని పార్టీలు ఏకమైన జగనన్న ని ఏమీ చేయలేవని ఆయన స్పష్టం చేశారు. కుటుంబాలలో చిచ్చుపెట్టి షర్మిలమ్మను జగనన్న పైకి పంపించడానికి కాంగ్రెస్ తెలుగుదేశం పార్టీలు ఏకమవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు మంచి జరుగుతుందని ఆయన తెలియజేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలివేటి సంజీవయ్యను మూడవసారి 75 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ

మిగతా 2లో

# ఘనంగా రంగనాథ స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం



2లో...





**-ఆలయ పాలకమండలి చైర్మన్‌గా మంచి కంటి శ్రీనివాసులు**

**-నూతన కమిటీ ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్, వైఎస్ఆర్ సిపి రాష్ట్ర కార్యదర్శి సన్నపురెడ్డి పెంచలరెడ్డి.**

# సుబ్రహ్మణ్యస్వామి పుస్తకాన్ని ఆవిష్కరించిన వి.పి.ఆర్



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరు వైసీపీ ఎంపి అభ్యర్థి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి. రచయిత, విశ్రాంత ఎమ్మార్వో దంపూరు రామకృష్ణ రచించిన సుబ్రహ్మణ్యస్వామి షష్టి పుస్తకాన్ని ఈ రోజు ఆవిష్కరించారు. నగరంలోని ఆయన నివాసరంలో రచయిత రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ ఆవిష్కరణ జరిగింది. కనుపర్తిపాడులో వెలిసిన శ్రీ నాగేంద్ర సహిత వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి ఆలయ విశేషాలు, స్వామివారి సాక్ష్యాత్కారాలు, భక్తుల స్వీయ అనుభూతులను పుస్తకంలో పొందుపరిచినట్లు రచయిత రామకృష్ణ వివరించారు. కార్యక్రమంలో విశ్రాంత ఏవో ఏలూరు శ్రీనివాసులు, రచయిత ఈతకోట సుబ్బారావు, పొన్నగంటి సాయికృష్ణ,విశ్రాంత ఎమ్మార్వో దూర్జటిసుధాకర్ పాల్గొన్నారు.

# రంగనాథ స్వామి ఆలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:** నెల్లూరు నగరంలో శ్రీ రంగనాథ స్వామి ఆలయం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. రంగనాథ స్వామి ఆలయ చైర్మన్ గా మంచి కంటి శ్రీనివాసులు, ధర్మకర్తలుగా పిన్నపరెడ్డి రాజేంద్ర, వేలూరు శ్రీనివాసులు, సాదా గోపి, బల్లవోలు రమణయ్య, ఎర్రబోలు మాధవి, అడపా లక్ష్మి, భాగి ప్రియాంక, వీరేపల్లి పద్మజ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఎక్స్ అఫీషియల్ మెంబర్ గా దొరస్వామి ప్రమాణస్వీకారం చేశారు.నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనీల్కుమార్ ఆలయ ఛైర్మన్, ధర్మకర్తలకు లకు అభినందనలు తెలియజేశారు. ఆ భగవంతుని ఆశీస్సులతో ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నాటి దేవస్థానానికి సేవ చేసుకోవడం ఎంతో భాగ్యమని, కమిటీ సభ్యులందరూ సమన్వయం చేసుకుంటూ దేవస్థాన అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. అనంతరం ఆలయ చైర్మన్ మంచి కంటి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతినిత్యం స్వామి చెంతన ఉండి ఈ పదవి చేయడం పూర్వజన్మ సుకృతం అని తెలిపారు. మాకు ఈ అవకాశం ఇచ్చిన సిటీ ఎమ్మెల్యే అనిల్ కు అభినందనలు తెలియజేశారు. నెల్లూరు ప్రజలందరూ స్వామి కృపా కటాక్షములు పొందగలరని తెలియజేశారు. నెల్లూరు ప్రజలు దైవంగా భావించే రంగనాథ ఆశీస్సులు అందరికీ ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు షేక్ అస్మ, గుంజి జయలక్ష్మి, ఏ.పి. ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొణిదల సుధీర్, శివకుమార్, వైఎస్ఆర్సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సూళ్లూరుపేట వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య. విజయసాయిరెడ్డి









ప్రజలను ఆయన కోరారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాషా మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఎంతోమంది ముఖ్యమంత్రి గా ఉన్నారని ఏ ఒక్క ముఖ్యమంత్రి కూడా సామాజిక సాధికారక బాటలో నడవలేదని నేడు భారతదేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి ప్రజలకు చేయని విధంగా సంక్షేమాన్ని తీసుకుని వచ్చి గ్రామ స్వరాజ్య పాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని ఆయన తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గంలో మూడవసారి కిలివేటి సంజీవయ్యను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆయన వెంట ఉపముఖ్యమంత్రి కే నారాయణస్వామి, ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా. ఎంపీ మద్దెల గురుమూర్తి,ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్, గూడూరు నియోజకవర్గం వైసీపీ అభ్యర్థి మెరుగు మురళీధర్, ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, నెల్లూరు జిల్లా వైసీపీ నాయకులు తిరుపతి జిల్లా నాయకులు నియోజకవర్గ వైసిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం ఆదాయం కలిపిస్తున్నా వెస్టీజ్ కంపెనీ-క్రౌన్ డైరెక్టర్ మహేష్.



**నెల్లూరు మేజర్ న్యూస్:** ఆరోగ్యంతో కూడుకున్న ఆదాయాన్ని వెస్టీజ్ కంపెనీ లో సంపాదించవచ్చని క్రౌన్ డైరెక్టర్ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ మిని హాల్ లో క్రౌన్ డైరెక్టర్ మహేష్ మాట్లాడుతూ వెస్టీజ్ కంపెనీ 20 సంవత్సరాలలో నాలుగున్నార కోట్ల మందికి ఉపాధి అవకాశాలు కల్పించిందని తెలిపారు. వేస్టేజీ ప్రోడక్ట్ వాడే ప్రజలు బాగా పనిచేస్తుందని తెలియజేశారు. నేటి యువతరానికి వెస్టీజ్ కంపెనీ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కంపెనీలో ఎంతోమంది ప్రైవేట్, గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఉపాధి సంపాదిస్తున్నారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శివరాణి టీం, రాధా టీం, పుష్ప రాజు టీం తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీరామ శోభాయాత్ర.



**నాయుడుపేట, (మేజర్ న్యూస్):**శ్రీరామ జన్మభూమి అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట సోమవారం జరుగునున్న నేపథ్యం లో సంఘీభావంగా ఆదివారం నాయుడుపేట పట్టణంలో శ్రీరామ భక్త బృందం ఆధ్వర్యంలో శ్రీరాముని శోభాయాత్ర కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. పట్టణంలోని శ్రీ విజయ గణపతి ఆలయం వద్ద నుండి పురవీధుల మీదుగా కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద ఉన్న శ్రీరామాలయం వరకు శ్రీరామ శోభాయాత్ర జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాముని చిత్రపటాన్ని ఊరేగిస్తూ శ్రీరామ స్మరణలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీరామ నామ స్మరణతో పట్టణం మారు మోగింది.

## మానవాళి విముక్తి పోరాటాలకు ఆధ్యుడు లెనిన్.




**నాయుడుపేట (మేజర్ న్యూస్):**మానవాళి విముక్తి కోసం సాగే విప్లవ ప్రగతికి లెనిన్ ధ్రువ నక్షత్రం అని నాయుడుపేట సిపిఎం మండల కార్యదర్శి ఎస్ మహేష్ బాబు అన్నారు. ఆదివారం నాయుడుపేట సిఐటియు కార్యాలయంలో లెనిన్ శత వర్థంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఎస్ మహేష్ బాబు మాట్లాడుతూ కేవలం 54 సంవత్సరాల తన జీవితకాలంలో లెనిన్ ప్రపంచకార్మిక విప్లవ ప్రగతిపైన చెరగని ముద్రను వేశారని కొనియాడారు.మార్క్సిజం అనే సృజనాత్మక శాస్త్ర సారాన్ని సమగ్రంగా అవగాహన చేసుకుని, దాన్ని సమకాలీన సమాజ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్ది, రష్యన్ విప్లవాన్ని విజయ పథంవైపు నడిపించారని తెలిపారు.దీనితో ప్రపంచంలో మొట్టమొదటి సోషలిస్టు దేశంగా సోవియట్ యూనియన్ ఆవిర్భవించిందన్నారు.మార్క్సిజంపై జరుగుతున్న అన్నిరకాల వక్రీకరణలకు వ్యతిరేకంగా పోరాడుతూ, విప్లవోద్యమాన్ని పట్టాలు తప్పకుండా కాపాడి, మార్క్సిజాన్ని సుసంపన్నం చేశారని తెలిపారు.విప్లవోద్యమ గమనంలో సంభవించే రకరకాల మలుపుల్లో సరియైన ఎత్తుగడలను అనుసరించటంలో తనకుతానే సాటి అనిపించుకున్నారని తెలిపారు.లెనిన్ ఒక మార్క్సిస్టు సిద్ధాంతకర్త, వ్యూహకర్త, గొప్ప ఎత్తుగడల రూప కర్త (ట్యాక్టీషియన్).ప్రపంచ వ్యాప్తంగాను, ప్రపంచంలోని ప్రతిదేశంలోను విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకుపోవటానికి ఆయన రచనలను నిరంతరం అధ్యయనం చేయటం అవసరం. అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటి యు జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ వెంకటేశ్వర్లు,సిపిఎం నాయకులు ఎస్ ముకుంద, ప్రజానాట్యమండలి నాయకులు గోపాలయ్య, రజక సంఘం నాయకులు పుట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

### శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా

### పాటించాల్సిన నియమాలు





**వింజమూరు మేజర్ న్యూస్** రామజన్మభూమి అయోధ్యలోరాముని విగ్రహ ప్రతిష్ట జరుగుతున్నసందర్భంగా ఉదయగిరి నియోజకవర్గం లోని మన హిందువులు అందరంఈ కింది విధంగా చేయాలనిభారతీయ జనతా పార్టీ ఉదయగిరి నియోజకవర్గ కన్వీనర్ కదిరి వెంకట రంగారావు ఒక ప్రకటనలో తెలియజేశారు22 వ తేదీన ఉదయం1)సంక్రాంతి రోజున ఎలా అయితే వాకిళ్లలోరంగురంగుల ముగ్గులు వేసుకున్నామోఅదేవిధంగా ఆరోజు ముగ్గులు వేయాలి, మామిడి తోరణాలు గుమ్మాలకు కట్టాలి,5 దీపాలు సాయంత్రం పూట వెలిగించాలి.అయోధ్య నుండి వచ్చిన అక్షింతలుఅందరూ తలపై చల్లుకొని ఆశీర్వచనం చేసుకోవాలి.. ఇంటి పైన కాషాయ జెండా కట్టాలి తదుపరి రామాలయమునకు చేరి రాముని దర్శనం చేసుకుని తిరిగి ఇంటిని శుభ్రం చేసుకుని ఇంటిలో పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని అక్షింతలను దేవుని దగ్గర ఉంచి సంకల్పం చేసుకొని అక్షంతలను. తలపైన కుటుంబ సభ్యులందరూ చల్లుకోవాలి చక్కగా పాటించి రాముని అనుగ్రహాన్ని పొందగలరని ఆయన కోరారు.

## నేటి నుంచి

## మహా కుంభాభిషేక వేడుకలు.



**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ ప్రాంతంలో ఉన్నా శ్రీ విద్యా గణపతి ఆలయంలో సోమవారం రాత్రి నుంచి మహా కుంభాభిషేక వేడుకలు ప్రారంభం కానున్నాయి. 24 తేదీ వరకు పూజలు కొనసాగుతాయని ఆలయ ధర్మకర్త పాజెర్ల శంకరయ్య తెలిపారు. రోజు ఉదయం, సాయంత్రం వేళలో జరిగే పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు.

### ప్రభుత్వం చొరవ తీసుకొని సమ్మెకు ముగింపు

### పలకాలి- జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి

**గూడూరు, మేజర్ న్యూస్** గూడూరులో కొనసాగుతున్న అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు 41వ రోజులకి చేరుకొంది. ఆదివారం జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పిహేమలత శిబిరం వద్దకు చేరుకొని సమ్మెలో కొనసాగుతున్న అంగన్వాడి కార్యకర్తలకు తమ పూర్తి మద్దతు ప్రకటించడం జరిగింది. మొదట కామ్రేడ్ విఐ లెనిన్ కు శత వర్ధంతి సందర్భంగా శిబిరం లోనే ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్వాడీల ఆందోళనకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా వారి మీద ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం చాలా దుర్మార్గమని, రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వినడనాడాలని, విపరీతంగా పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, 41 రోజులుగా ఆందోళన చేస్తున్న అంగన్వాడీల ఆవేదన ప్రభుత్వం అర్ధం చేసుకోవాలని, వేతనాలపై నిర్దిష్ట ప్రతిపాదనలతో ప్రభుత్వం ముందుకు రావాలని, రాజకీయ దృష్టితో కాకుండా న్యాయ సమ్మతమైనటువంటి దిశగా సమస్యలు పరిష్కరించాలని, ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని సమ్మెకు ముగింపు పలకాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జోగి శివకుమార్, గూడూరు పట్టణ సిఐటియు అధ్యక్షులు బివి రమణయ్య, కార్యదర్శి యస్ సురేష్, అంగన్వాడి అధ్యక్షురాలు ఇంద్రా వతి, కార్యదర్శి బిఎస్ ప్రభావతి, సెక్టార్ లీడర్లు పెంచలమ్మ, ముని, లక్ష్మి, మంగమ్మ , ప్రసన్న, సుబ్బయ్య, బి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం రావాలి





### మాజీ ఎమ్మెల్యే బొల్లినేని

**వింజమూరు మేజర్ న్యూస్** ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు తెలిపారు ఆదివారం వింజమూరులో మండల తెలుగుదేశం కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో సుజాతనగర్ కాలనీలో జరిగిన మూడవ రోజు ప్రజా దీవెన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మండల నేతలతో కలిసి ఇంటింటికి తిరిగి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కి సంబంధించిన కరపత్రాలను అందజేస్తూ తెలుగుదేశం పార్టీకి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు ప్రస్తుతం రాష్ట్రంలో అరాచకాలు తప్ప అభివృద్ధి కనిపించడం లేదని ఆయన అన్నారు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని ఇప్పటికే రాష్ట్రం అభివృద్ధిలో ఎంతో వెనుకబడిందన్నారు నియోజకవర్గంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప మరొకటి కనిపించదన్నారు ఉదయగిరి నియోజకవర్గం లో 3600 కోట్లతో కంటికి కనిపించే అభివృద్ధి పనులను చేపట్టామని ఆయన అన్నారు జనసేన నాయకులు స్వచ్ఛందంగా కార్యక్రమానికి విచ్చేసి పార్టీ విజయానికి కృషి చేస్తున్నారని తెలిపారు గ్రామీణ రహదారులు గుంత మయమైన పట్టించుకున్న వారే లేకుండా పోయారన్నారు రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే తెలుగుదేశం ప్రభుత్వానికి సాధ్యమవుతుందని ఆయన తెలిపారు అన్యాయంగా అమాయకులపై అక్రమ కేసులు బనాయించడం పరిపాటిగా మారిందన్నారు ప్రజా దీవెన కార్యక్రమానికి ప్రజలు మంగళహారతులు ఇచ్చి బ్రహ్మరథం పడుతున్నారన్నారు ఎన్నికలు ఎప్పుడు వస్తాయో అంటూ ఎదురు చూస్తున్నారని తెలుగుదేశం ప్రభుత్వానికి ఓటేసి ఈ అరాచక పరిపాలనను వదిలించుకుందామని ఆశతో ఉన్నారన్నారు మా ప్రభుత్వ ఆయాంలో ఆగిపోయిన అభివృద్ధి పనులను తిరిగి ప్రభుత్వం రాగానే చేపడుతామని ఆయన తెలిపారు ఈ గ్రామానికి మొట్టమొదటిసారిగా రోడ్డు మార్గాన్ని కల్పించింది తెలుగుదేశం పార్టీ అని తెలిపారు కావున రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో కోడూరి నాగిరెడ్డి గూడా నర్సారెడ్డి చల్ల వెంకటేశ్వర్లు చల్ల శ్రీనివాసులు మంచాల శ్రీనివాసులు గురజాల వాసు జి సుదర్శన్ రెడ్డి కొండపల్లి వెంకటేశ్వర్లు షేక్ ఖాజావలి యారం కృష్ణయ్య నూతల పాటిజయలక్ష్మి ఓంకారం వేణుగోపాల్ చావా మహేంద్ర చెన్నుపాటి ప్రసాద్ పాముల పాటి మాల్యాద్రి షేక్ బాదుల్లా షేక్ అబ్దుల్ నబి గంగ పట్ల వెంగయ్య గూడూరు రామచంద్రారెడ్డి పి మాల్యాద్రి తిరుపతి ఆచారి బొగ్గవరపు వేణు డి రామ్మోహన్ బి వేణు జనసేన నాయకులు ఇమ్రాన్ భాష సుభాని ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# జగన్ రెడ్డికి డాక్టర్ బీఆర్

# అంబేద్కర్ పేరును ఉచ్చరించే నైతిక హక్కు లేదు.



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.**దళిత ద్రోహి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని ప్రజలకు మంచి పాలన ఇవ్వాల్సిన ముఖ్యమంత్రి దుర్మార్గుడిలా ప్రవర్తిస్తున్నారనిమాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ వైకాపా ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.నిత్యం బటన్ నొక్కుతానని సీఎం చెబుతుంటారని, దానివల్ల ప్రజలకు ఇచ్చేది పిసరంత.ఆయనకు మాత్రం లాభం కొండంత అని విమర్శించారు.గూడూరు పట్టణంలోని తెలుగు దేశం పార్టీకార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ టీడీపీ జాతీయఅధ్యక్షుడు చంద్రబాబునాయుడు సభలకు ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందనను చూసి సీఎం జగన్రెడ్డితో సహా వైసీపీ నాయకులకు ఓటమి భయం పెట్టుకుందని ఆయన అన్నారు. దళితులకు అన్ని విధాల న్యాయం చేసిన పార్టీ ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దళితుల సంక్షేమ కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదాని అన్నారు.రానున్న ఎన్నికల్లో వైసీపీకి అన్ని వర్గాల ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వైసీపీ నాయకులకు నవర త్రాలపై నమ్మకం లేక దొంగ ఓట్లపైనే ఆదారపడ్డారని ఎద్దేవా చేశారు.దళిత ద్రోహి ,అవినీతి పరుడు ,ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు.దళితుడైన కోడికత్తి శ్రీనును ఎన్నికల ముందు అక్రమంగా కేసులో ఇరికించి ఐదేళ్లుగా నానా ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. శ్రీనును వెంటనే విడుదల చేయించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ప్రలోభాలకు గురి చేసేందుకే అంబేద్కర్ స్మృతివనం ఏర్పాటు చేశారని ఆరోపించారు.జగన్ రెడ్డికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును ఉచ్చరించే నైతిక అర్హత లేదన్నారు. జగన్ రెడ్డి దళితులకు చేసిన ఆకృత్యాలకు పాప పరిష్కారం ఈ జన్మలో కడుక్కున్నా పోవన్నారు. అంబేద్కర్‌ను ఆకాశంలో పెట్టి దళితులను పాతాళానికి తొక్కడం జగన్ రెడ్డి నైజమన్నారు. ఐదేళ్ల పాలనలో దళితులపై వేలకు పైగా దాడులు జరిగాయని, వేల మంది దళితుల్ని హత్య చేశారన్నారు. దళిత దీనజనోద్ధారకుడిలా తన ఎస్సీ, ఎస్టీ అంటూ ఊదరగొట్టే జగన్ రెడ్డి పాలనలో వారానికి నలుగురు దళితులు హత్యలకు, ఆరుగురు హత్యాయత్నాలకు, రోజుకు ఇద్దరు దళితులు దాడులకు, వారానికి ముగ్గురు దళిత మహిళలు లైంగిక దాడులకు గురవుతున్నారని మండిపడ్డారు.దళితులకు రాజ్యాంగ బద్ధంగా అమలు కావాల్సిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసిన జగన్ రెడ్డి ఏ ముఖం పెట్టుకుని విగ్రహావిష్కరణ చేస్తారని ఎద్దేవా చేశారు. లక్షల మంది దళిత సోదరులకు టీడీపీ హయాంలో ఉపాధి కల్పిస్తే జగన్ మోహన్ రెడ్డి ఎస్సీ కార్పొరేషన్ ను నిర్వీర్యం చేశాడని దుయ్యబట్టారు. దళిత బిడ్డలు విదేశాల్లో విద్యనభ్యసించేందుకు తీసుకొచ్చిన అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని నాలుగేళ్ల పాటు అటకెక్కించి అంబేద్కర్ పేరు తొలగించి జగన్ రెడ్డి విదేశీ విద్యగా మార్చి రాజ్యాంగ నిర్మాతను అవమాన పరిచారని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ఆరోపించారు. దళితులు ఆత్మగౌరవంతో సగర్వంగా బతికేందుకు టీడీపీ ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం (ల్యాండ్ పర్చేజింగ్ స్కీమ్) తీసుకొస్తే జగన్ దాన్ని రద్దు చేశారని ఆయన మండిపడ్డారు. దళిత యువకులు ప్రయోజనం పొందిన ఇన్నోవా కార్ల పథకం రద్దు చేసిన దళిత ద్రోహి కూడా జగనే అన్నారు. ఎస్సీ, ఎస్టీ చెల్లెమ్మల వివాహానికి 'వైఎస్ఆర్ పెళ్లికానుక' రూ.లక్ష ఇస్తానని మ్యానిఫెస్టోలో చెప్పి ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దళితులపై జరిగిన దాడులు, నేరాలు ఘోరాలతో "దళితులపై అధికార గణం జరిపిన దాడులని, ఆయన తెలిపారు. నా ఎస్సీలు, నా ఎస్టీలు అని దీర్ఘాలు తీసే జగన్‌కు దళితులపై తాను పలికే చిలక పలుకుల్లో పావు శాతమైనా ప్రేమ ఉంటే దళితులపై ఇన్నిదారుణాలు జరిగేవా?అని ప్రశ్నించారు. ఎస్సీ,ఎస్టీల సాధికారత అంటే వారికి ఉపాధి అవకాశాలు వారి నివాస ప్రాంతాలలో కనీస సౌకర్యాలు కల్పించడం, కానీ ఈ వైసీపీ ప్రభుత్వం అలాంటి చర్యలేమీ చేపట్టడం లేదనిఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులకు రాజ్యాంగబద్ధంగా అమలు కావాల్సిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేసి ఏ మొహం పెట్టుకుని విగ్రహ ఆవిష్కరణ చేస్తావని సీఎంను ప్రశ్నించారు. ఎన్నికల వరకు పథకాలు, ఎన్నికలప్పుడు విగ్రహాలు ఏర్పాటా అంబేద్కర్ మహనీయుడు కోరుకుంది అని సమాజంలో దళితులపై వివక్ష పోవాలనుకున్నాడు. కానీ కంసమామ జగన్ దళితులని హత్యలు చేసినవారిని చేరదీస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత ద్రోహి జగన్ ని చిత్తు చిత్తుగా ఓడించాలి అని ప్రజలకు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు దళితులు ఎస్టీలు మైనార్టీలు ఓట్లు వేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని అరాచ పాలనకు చెమర గీతం పాడాలని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కోరారు.

## ప్రజాసమస్యలు పట్టించుకోని పాలకులు

### -బస్‌షెల్టర్లులేక అవస్థలు





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రయాణీకులు బస్‌షెల్టర్లు లేక ఇబ్బందిపడుతుండగా వాటిని చిన్నసమస్యలుగా భావిస్తున్నారా, ఇలాంటి చిన్న సమస్యలను తాము పట్టింకోవాల్సిన అవసరమా అని బావిస్తున్నారా , పాలకులు ఎలాభావిస్తున్నారో కానీ జనాల ఇబ్బందులు మాత్రం తీవ్రంగా ఉంటున్నాయి. ఆత్మకూరు పట్టణంలో, పరిసరాల్లో పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వంతో ప్రమాణీకులు బస్సుల కోసం వేచిఉండేందుకు షెల్టర్లు లేక ఎండలో, వానలో నానా అవస్థలు పడుతున్నారు. అనాదిగా ఈసమస్యల గురించి పత్రికలు ఘోసిస్తున్నా ప్రజలుగీపెడుతున్నా ఎవరూ చెవికెక్కించుకోవడం లేదు. ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఎదుట, సోమశిల రోడ్డు సెంటర్‌లో, ఆంధ్రా ఇంజనీరింగ్‌కాలేజి వద్ద, ఏఎస్‌పేట క్రాస్‌రోడ్డువద్ద ప్రయాణీకులు, రోగుల బంధువులు బస్సుల కోసం మండుటెండల్లో మలమలమాడుతూ వానల్లో తడుస్తూ తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. అనివార్యమై వారంతా బస్సులకోసం వేచి ఉంటూ అవస్థలు పడుతున్నారు. సోమశిల రోడ్డు సెంటర్‌లో అనంతసాగరం, సోమశిల, అప్పారావుపాళెం, మహిమలూరు, కలువాయి తదితర ప్రాంతాలకు వెళ్ళే ప్రయాణకులు అక్కడ దుకాణాల పంచన బస్సులు, ఆటోల కోసం వేచి ఉంటూ ఇబ్బందిపడుతున్నారు. జిల్లా ప్రభుత్వ వైద్యశాల వద్ద నిత్యం వచ్చే రోగులు, వారి బంధువులు హాస్పిటల్ ఎదుట షెల్టరు లేక అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యల పట్ల ఎవరుకూడా కనికరించడం లేదని వాపోతున్నారు. రెవిన్యూ డివిజన్‌కేంద్రం, నియోజకవర్గ కేంద్రం, మున్సిపల్ కేంద్రం అయిన ఆత్మకూరు పట్టణంలో నిత్యం వేలాదిమంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తుంటారు. మున్సిపల్ బస్టాండు వద్ద గతంలో ఒక షెల్టరు ఉండగా రెండేళ్ళ క్రితం దాన్ని అధికారులు తొలగించగా నాటినుండి ఎవరెంతగా మొరపెట్టుకుంటున్నా నిర్మించే పరిస్థితి లేకపోగా ఆరునెలల క్రితం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తమ సోదరుడు దివంగత మంత్రి గౌతంరెడ్డిపేరుతో ఉన్న ఎంజిఆర్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వంత నిధులతో బస్టాండును నిర్మించి ప్రారంభించారు. ఆత్మకూరు-నెల్లూరుపాళెం మార్గంలో ప్రభుత్వ జిల్లా వైద్యశాల ఎదుట ప్రయాణీకుల అవస్థలు వర్ణనాతీతంగా ఉంటున్నాయి. అక్కడి ప్రయాణీకుల అవస్థలు గమనించిన ఆనం వెంకటరమణమ్మట్రస్ట్‌వారు ఒక చిన్నిపాటి షెల్టరు నిర్మించగా కొంతమేరకు సౌకర్యంగా ఉంటుండగా ఆసమీప రియల్టర్లు దాన్ని తొలగించారు. ఇక అధికారులపరంగా నిర్మించాలని పదేపదే వేడుకుంటున్నా ఏమాత్రం చెవికెక్కించుకోవడం లేదు, దాంతో హాస్పిటల్‌కు వచ్చిపోయే రోగులు, వారి బంధువుల బస్సులు, ఆటోలకోసం రోడ్డు అంచున ఎండలో,వానలో వేచి ఉంటూ తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారు. నిత్యం ఈమార్గాన వెళ్ళే అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రయాణీకుల అవస్థలు చూస్తూనే ఉంటున్నా ఏమాత్రం స్పందించడంలేదని సర్వత్రా విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యశాల, సోమశిల రోడ్డుసెంటర్,ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజి, నాగులపాడురోడ్డు సెంటర్, ఏఎస్‌పేట క్రాస్‌రోడ్డుసెంటర్‌లలో బస్‌షెల్టర్ల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని సర్వత్రా కోరుతున్నారు. ప్రజలచేత ఎన్నుకోబడిన పాలకులు కూడా ఇలాంటి ప్రజాసమస్యల పట్ల స్పందించడంలేదని కూడా పలువురు ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గమనిస్తారేమో చూడాల్సి ఉంది.

# ఉధృతమవుతున్న అంగన్‌వాడీల ఉద్యమం





### విజయవాడకు తరలిన నాయకులు

### -ఛలో విజయవాడనేడే

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వం అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం కక్షసాధింపు విడనాడాలని, న్యాయమైన కోర్కెలను ఆమోదించి సమ్మె విరమింపజేయాలని యూనియన్ నాయకులు, సిపిఎం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఓవైపు ప్రభుత్వం అంగన్‌వాడీలను భయాందోళనకు గురిచేస్తూ బెదిరిస్తున్నారు. అయినా తాము వెరవబోమని, కోర్కెలు ఆమోదించేంతవరకు సమ్మె విరమించబోమంటూ అంగన్‌వాడీలు తమ ఉద్యమాన్ని రోజుకొక నిరసన కార్యక్రమం నిర్వహిస్తూ తీవ్రతరం చేస్తున్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం గతనెల12వతేదీనుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మె ఆదివారానికి 41వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. ఆదివారాలు, సంక్రాంతి పండుగలు సైతం పట్టించుకొనకుండా వారు శిబిరంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులంతా ఇందులో భాగంగా ప్రతిరోజూ ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆదివారం అంగన్‌వాడీ యూనియన్ నాయకులు పలువురు రాష్ట్రకమిటీ పిలుపుమేరకు విజయవాడకు తరలివెళ్ళారు. విజయవాడలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర నాయకుడు సుబ్బరావమ్మ తదితరులు ఆమరణ దీక్ష చేస్తుండగా ఆరోగ్యం క్షీణించిందంటూ ఆమెను హాస్పిటల్‌కు తరలించారు. పోలీసులు దౌర్జన్యంగా ఆమెను తరలించడం, నెల్లూరు తదితరచోట్ల అంగన్‌వాడీ,సిఐటియు నాయకులను బలవంతంగా లాక్కెళ్ళి అరెస్టులు చేయడం, లాఠీచార్జితో పలువురు నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు గాయపడి హాస్పిటల్‌లో చేరి చికిత్స పొందుతుండడంతో అందుకు నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఛలో విజయవాడకు పిలుపునివ్వగా సోమవారం వందలాదిమంది అంగన్‌వాడీలు తరలివెళ్ళేలా నిర్ణయించారు. ఇప్పటకౌనా ప్రభుత్వం న్యాయమైన తమ కోర్కెలను ఆమోదించి సమ్మె విరమింపజేయాలని, కక్షసాధింపు విడనాడాలని వారు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, ఈసమ్మెకు సంఘీభావంగా పాల్గొన్న సిఐటియు, సిపిఎం నాయకులు జి.శివప్రసాద్,ఆత్మకూరు నాగయ్య, కె.డేవిడ్‌రాజు, జి.లక్ష్మిపతి, ఎం.నాగేంద్ర, రైతుసంఘ ప్రధానకార్యదర్శి లక్కు కృష్ణప్రసాద్ తదితరులు ప్రసంగించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సమస్యలు పరిష్కరించకుండా సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి నిర్వహించాలని ఆదేశించడం , ఎస్మాచట్టం ప్రయోగించడం, షోకాజ్‌నోటీసులు జారీచేయడం, ఉద్యోగాలను ఊడబెరుకుతామని హెచ్చరికలు చేయడం తదితర విధాలుగా ఉద్యమాన్ని అణచివేయబూనడం దుర్మార్గమని వారు తీవ్రంగా విమర్శించారు. పూర్తిసమయం కేటాయించి ప్రభుత్వం సూచించిన నియమావళిమేరకు విధులు నిర్వహిస్తున్నా తమకు కనీసవేతనాలిచ్చే అంశం మాత్రం పట్టించుకోవడం లేదని యూనియన్ ప్రాజెక్టుకమిటీ కార్యదర్శి రాధ పేర్కొన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, ఎఫ్‌ఆర్‌ఎస్‌ను రద్దుచేయాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని తదితర డిమాండ్ల సాధనకోసం అంచెలంచెల పోరాటాన్ని తమ యూనియన్ నిర్ణయించిన అనంతరం సమ్మె చేస్తున్నామని రాధ పేర్కొన్నారు. తమ కోర్కెలను ఆమోదించేంతవరకు నిరవధిక సమ్మెకొనసాగిస్తామని రాధ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం,సిఐటియు,ప్రజానాట్యమండలి నాయకులు షేక్ సంధాని, గద్దర్‌బాబు, ఆళ్ళ హజరత్తయ్య, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్.విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌సేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు ప్రాంతంలో కోట్లవ్యయపు ఎత్తిపో(యిన)తల పధకాలు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ప్రాంతంలో దశాబ్దాల తరబడి కోట్ల రూపాయల ప్రభుత్వనిధులు వ్యయం చేసి ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాలు వాటి ఆనవాళుళ్ళు కూడా లేకుండా నిరుపయోగం కాగా వాటిని పునరుద్ధరించాలని పలువురు రైతులు కోరినా ప్రయోజనం లేకపోయింది. సాగునీటి వనరులను పెంచాలని, భూగర్భజలాలమట్టం గణనీయంగా పెంచాలని, వర్షాధారపు సాగునీటి వనరులున్న గ్రామాల రైతులకు సాగునీరందించాలని భావించిన ప్రభుత్వం ఇరిగేషన్ అబివృద్ధి కార్పోరేషన్ (ఐడిసి) ద్వారా, ఎస్సీ కార్పోరేషన్ ద్వారా కోట్లాది రూపాయల వ్యయంతో గతంలో ఆత్మకూరు ప్రాంతంలోని పలు గ్రామాల్లో ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేశారు. భూమిఅబివృద్ధి పథకం ద్వారా కూడా నిధులు వ్యయం చేశారు. కానీ క్రమీణా నిర్వహణా లోపంతో ఆపథకాలు మరుగునపడిపోయాయి. లక్షలు వ్యయం చేసిన ఈ పథకాల లక్ష్యం గొప్పదే అయినా నీరుగారిపోయింది. మూడేళ్ళుగా పుష్కలంగా వర్షాలు కురిసి సాగునీటి కొరత లేకుండా రైతులు పంటలు సాగుచేసుకుంటుండగా గత ఏడెమినిది సంవత్సరాలుగా తీవ్ర వర్షాభావ పరిస్తితి ఏర్పడడం, పైతట్టు ప్రాంతాల నుండి సోమశిల జలాశయంకు మాత్రం కొంతమేరకు నీరు రప్పించడం, ఆపరిధిలోని రైతులు మాత్రం కష్టంగా ఒక పంట పండించుకోవడం తెల్సిందే. గత ప్రభుత్వం సాగునీటికి ప్రాధాన్యత ఇస్తున్నామని, దాంతోపాటు గతంలో ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాలను కూడా పునరుద్ధరిస్తామని ప్రకటించగా అందరూ ఆశపడినా ప్రభుత్వం మళ్ళీ వాటి గురించి పట్టించుకోలేదు. గతంలో ఐడిసి ద్వారా ఎత్తిపోతల పథకాలు, చెక్‌డ్యామ్‌లు, ఊటచెరువులు నిర్మించారు. ఆత్మకూరు ప్రాంతంలో నారంపేట వద్ద మాజీ ఎమ్మెల్యే కంచర్ల శ్రీహరినాయుడు ల్యాండ్‌సీలింగ్ ద్వారా దాదాపు 175 ఎకరాల భూమిని సిజెఎఫ&ఎస్‌గా ప్రభుత్వం ద్వారా చెర్లోయడవల్లి, నారంపేట, రావులకొల్లు గ్రామ ఎస్సీ,ఎస్టీ,బిసిలకు పంపిణీ చేశారు. 1994లో అప్పటి ఎమ్మెల్యే డాక్టర్ బొమ్మిరెడ్డి సుందరరామిరెడ్డి ఎత్తిపోతల పథకం కోసం 14.4లక్షల రూపాయలు మంజూరు చేసి ఏర్పాటు చేయించారు. కొంతకాలానికి ఆపథకం నిరుపయోం కావగం, బొగ్గేరు గట్టున నిర్మించిన మోటర్‌షెడ్ శిథిలం కావడం, మోటర్లు పూర్తిఆ చెడిపోవడం, కొంతకాలానికి అప్పటి ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్యనాయుడు నారంపేట ఎత్తిపోతల పథకం, పొలాలను పరిశీలించి స్వంత నిధులతో కొన్ని బావులు త్రవ్వించడంతోపాటు ప్రభుత్వం ద్వారా 20బావులు త్రవ్వించి అందరికీ ఆయిల్ ఇంజన్లు సమకూర్చినా అవికూడా కొంతకాలానికి మరుగునపడిపోయాయి. కాగా ఏడాదిన్నర క్రితం ఆపొలాలను పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు సేకరించి రైతులకు పరిహారం చెల్లించి అక్కడ శంఖుస్థాపన గావించారు. ఇక ఈఎత్తిపోతల పథకం పునరుద్ధరించాల్సిన అవసరం లేకుండా పోయింది. బొల్లినేని కృష్ణయ్యనాయుడు మండలంలోని మురుగుళ్ళలో కూడా ఎత్తపోతల పథకాన్ని స్వంత నిధులతో పునరుద్ధరించగా కొంతకాలానికి నిరుపయోగమైంది. మండలంలోని వెంకట్రావుపల్లిలో 1971లో 50మందికి, 1990లో32మందికి 5లక్షల రూపాయలతో ఎత్తిపోతల పథకం మంజూరు చేయగా భూమిఅభివృద్ధి పథకం ద్వారా 80వేల రూపాయలిచ్చారు. కానీ ఈపథకం కూడా వినియోగంలో లేదు. 1987లో వెన్నవాడలో కుంపుడుబావుల పథకం 4లక్షల రూపాయలతో మంజూరైంది. అదీ నిరుపయోగమైంది. 1999లో అప్పారావుపాళెంలో 18లక్షలరూపాయలతో ఎత్తిపోతల పథకం మంజూరు చేయగా బోర్లు,ఫిల్టరుపాయింట్లు వేసి మామిడి మొక్కలు నాటించగా నాలుగైదేళ్ళకే కనుమరుగయ్యాయి. ఈవిధంగా నిధులు బూడిదలో పోసిన పన్నీరయ్యాయని, నీరు-చెట్టు అని సాగునీటికి ప్రాధాన్యత ఇచ్చిన గత ప్రభుత్వం వద్ద ఈపథకాలను పునరుద్ధరించాలని కోరినా పట్టించుకోలేదని పలువురు రైతులు ఆవేదనతో పేర్కొన్నారు. ఈ ప్రభుత్వమైనా ఆయా పథకాలను పరిశీలించి ఏమాత్రం అవకాశాలున్నచోట పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## పెన్నెపల్లిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు కేంద్ర ప్రభుత్వం అధించే సంక్షేమ పథకాలు ప్రజలకు తెలిసేవిధంగా మండలంలోని పెన్నేపల్లి గ్రామ పంచాయతీ నందు మండల బీజేపీ అధ్యక్షులు గోగుతొట్టి మురళి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బీజేపీ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ పెద ప్రజలకు కొరకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. ఇందులో ముఖమైన పథకాలలో భాగంగా ఆయుష్మాన్ భారత్ పథకం కింద ప్రతి కుటుంబానికి రోగాన భారిన పడ్డ ప్రజలకు వైద్యం నిమిత్తం 5 లక్షల రూపాయలు ఇస్తున్నారని వారు తెలిపారు. అదేవిదంగా పియం కిసాన్ ద్వారా 6000 రూపాయలు నగదు అందుతుందని వారు తెలిపారు. ప్రధాన మంత్రి ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు తెలుసుకోవలాని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కె సురేష్ బాబు, మండల వ్యవసాయశాఖ అధికారి జి ప్రవీణ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాకాడు సెబ్ సీఐ పాశం ప్రసన్నలక్ష్మి బదిలీ



**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పాశం ప్రసన్న లక్ష్మి బదిలీపై గుంటూరు జిల్లా మంగళగిరి కి వెళ్తున్నట్లు సెబ్ సీఐ ప్రసన్నలక్ష్మి తెలిపారు. బాపట్ల జిల్లా నుంచి సెబ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవర శ్రీనివాసులు విధులపై వాకాడు కు వస్తున్నట్లు ఆమె తెలిపారు. అదేవిధంగా ఎస్సైగా పనిచేస్తున్న రవీంద్రబాబు బదిలీపై పల్నాడు జిల్లా మాచర్లకు,మాచర్ల లో పనిచేస్తున్న జయరావు వాకాడు కు రాన్నట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసన్న లక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ తాను వాకాడు సర్కిల్ పరిధిలోని కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో ప్రభుత్వ నిబంధన ప్రకారం బెల్ట్ షాపులు, కూల్ డ్రింక్ షాపులు, ఫ్యాన్సీ స్టోర్ లలో అమ్ముతున్న గుట్కాలు, అదేవిధంగా బయటి నుండి వస్తున్నఅక్రమ మద్యం విక్రయాలను అరికట్టడంలోప్రసన్న లక్ష్మి ఉక్కు పాదం మోపిన విషయం తెలిసిందే.

### రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**తడ మేజర్ న్యూస్.** మండల పరిధిలోని చేనీగుంట కూడలి వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది తడ పోలీసుల సమాచారం మేరకు తడ శ్రీకాళహస్తి రోడ్డులో కెవిఆర్ హొటల్లో పనిచేస్తున్న కావలి కి చెందిన సాయి వంశీకృష్ణ మోటార్ సైకిల్ పై సూళ్లూరుపేటకు వెళ్లి తడకు వస్తుండగా చేనిగుంట మలుపువద్ద ఉన్నట్టుండి ట్రాక్టర్ జాతీయ రహదారిపై నెల్లూరు వైపు త్రిప్పడం తో మోటార్ సైకిల్ అదుపు తప్పి ట్రాక్టర్ ను డీ కొట్టడం తో వంశీకృష్ణ తలకు తీవ్ర గాయాలై మృతి చందినట్లుగా తడ ఎస్ ఐ జేపీ శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

# ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలపడమే మా అజెండా



ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

### ఎమ్మెల్యే మేకపాటి విజయీభవ యాత్రకు ఘన స్వాగతం

### అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మేకపాటి

అనుమసముద్రంపేట మేజర్ న్యూస్ఆత్మకూరునియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలపడమే మా అజెండా అని, రానున్న మూడు నెల్లలో ప్రతి రోజు రెండు, మూడు పంచాయతీల్లో పర్యటించి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పటి వరకు చేసిన అభివృద్ధిని వివరిస్తూ రాబోయే రోజుల్లో ఆ గ్రామాలకు మళ్లీ మేము చేసే పనులను వివరించేందుకే విజయీభవ యాత్ర ముఖ్య ఉద్దేశ్యమని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు ఆదివారం ఏఎస్పేటమండలంహసనాపురంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి విజయీభవ యాత్రను ప్రారంభించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘన స్వాగతం పలికారుతొలుత గ్రామంలోని భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలోని ఎంపీయుపి పాఠశాల ప్రహరీగోడనిర్మాణం పూర్తి కావడంతో ఎమ్మెల్యే మేకపాటి ప్రారంభోత్సవం నిర్వహించారు అనంతరం విజయీభవ యాత్రను ప్రచారరథం మీదుగా ప్రజలందరి ఆశీర్వదాలు తీసుకుంటు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి సాగారు. ఈ సందర్భం గ్రామంలో పలువురు చేనేత, ఇస్త్రీ దుకాణాన్ని ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందుతున్న వారితో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆప్యాయంగా మాట్లాడారు. ఇస్త్రీ దుకాణంలో స్వయంగా బట్టలను ఇస్త్రీ చేసి వారిని స్వయం ఉపాధి వైపు ప్రోత్సహించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో ఇప్పటి వరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల రూపంలో రూ. 1400 కోట్లు అందచేశారని వివరించారు. మరో రూ. 300 కోట్లు మౌళిక సదుపాయాల కల్పన కోసం అందచేశారని, దీంతో మొత్తం రూ. 1700 కోట్లను ఆత్మకూరు నియోజకవర్గంలో అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేశారని వివరించారు. ప్రతి ఇంట్లో ప్రజలు ముఖ్యమంత్రి జగనన్న అందచేసిన సంక్షేమ పథకాల ద్వారా ఏ మేరకు లబ్ది పొందారో స్వయంగా వారితోనే మాట్లాడడం జరుగుతుందని, అదే విధంగా సచివాలయం పరిధిలో అందచేసిన అభివృద్ధి గురించి వివరిస్తామని, రాబోయే రోజుల్లో ఆ గ్రామాలకు అందచేసే సంక్షేమ, అభివృద్ధి పనులను వివరిస్తామని అన్నారుఆత్మకూరు నియోజకవర్గంలో పారిశ్రామిక అభివృద్ధి కోసం ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేశామని, ఐఐటీ తిరుపతి వారి సహకారంతో ఎంఎస్ఎంవి పార్కులో పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో పాటు ఇంకా ఆరు నెలల వ్యవధిలో పరిశ్రమలు ఏర్పాటుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వివరించారు. ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక మెనిఫెస్టోను ఏర్పాటు చేస్తామని తెలిపారు ప్రభుత్వం ఇప్పటి వరకు సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లీనిక్ లు, మిల్క్ చిల్లీంగ్ సెంటర్లు, నాడు నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి పనులకు సంక్షేమ పథకాలకు అధిక మొత్తంలో నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు సంక్షేమ పథకాలు అందుకున్న ప్రతి కుటుంబం తమ కుటుంబంలో ముఖ్యమంత్రి అందచేసిన సంక్షేమాన్ని చూసి ఓటు వేయాలని కోరుతున్నామని తెలిపారురానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ఆత్మకూరు నియోజకవర్గానికి సంబంధించి మెనిఫెస్టోలో ప్రకటించే విధంగా కోరడం జరిగిందని, మెట్ట ప్రాంత ప్రజలకు అవసరమైన హైలెవల్ కెనాల్ పూర్తి చేయడంతో పాటు ఆత్మకూరు నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడం, రోడ్లు, డ్రైన్లు తదితర మౌళిక సదుపాయాల ఏర్పాటు కోసం ప్రణాళికలు సైతం సిద్ధం చేసి అందచేశామని అన్నారు. ఇంకా మిగిలిన అభివృద్ధి పనులను మెనిఫెస్టోలో పొందుపరచాలని కోరామని పేర్కొన్నారుఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీలో పర్యటించి ప్రజలతో మాట్లాడేందుకు విజయీభవ యాత్రను ప్రారంభించామని తెలిపారు ముఖ్యమంత్రి కోరిన మేరకు 175కు 175 స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు విజయం సాధించేలా ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలోఏ ఎస్ పేట మండల కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి జడ్పిటిసి సభ్యులు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ రాజవోలు సొసైటీ అధ్యక్షులు కల్లూరు ప్రభాకర్ రెడ్డి జే సి ఎస్ మండల కన్వీనర్ పులిమి వెంకట రమేష్ రెడ్డి సర్పంచ్ నారె వెంకట కృష్ణయ్య మండల నాయకులు అంబవరపు కోటిరెడ్డి శ్రీనివాసులు నాయుడు తిప్పిరెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి సూర శ్రీనివాసుల రెడ్డి రవీంద్రారెడ్డి వెంకటేశ్వర్ల రెడ్డి మండలంలోని నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పార్టీల పడమటి సంధ్యారాగం.

### చిట్టమూరు నాయకులు చూపు జనసేన వైపు..?

### వైకాపా,తెదేపా నేతల్లో చాప కింద నీరులా అసమ్మతి.

**చిట్టమూరు మేజర్ న్యూస్** అధికార వైకాపా,ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలలో అసమ్మతి నేతలు కొందరు జనసేనకు జై కొట్టేందుకు ఉవ్విళ్లూరుతున్నట్లు చిట్టమూరులో చర్చనీయాంశమైంది. వైకాపాలో గ్రూపుల పోరు,తెదేపాలో సముచిత స్థానం,గుర్తింపు అందక, నాయకత్వ పోకడలతో నెలకున్న నైరాస్యంతో చాప కింద నీరులా అసమ్మతితో పలువురు జనసేన వైపు చూసేలా పరిస్థితులు ఏర్పడ్డాయన్న ఆరోపణలున్నాయి. ప్రస్తుతం ఇదే అంశం మండలంలో హాట్ టాపిక్ గా మారింది.

**వైకాపాలో గ్రూపుల పోరే ప్రధాన కారణం**

వైకాపా గూడూరు అభ్యర్థిత్వం మేరుగ మురళికి ఖరారు కావడంతో ప్రస్తుత ఎమ్మెల్యే వరప్రసాద్ రావు జనసేన తిరుపతి ఎంపీ అభ్యర్థిగా ప్రయత్నిస్తున్నారన్న వార్తలు సోషల్ మీడియా వేదికగా ప్రచారం జరుగుతోంది. దీంతో అధికార వైకాపాలో ఏర్పడ్డ గ్రూపుల మధ్య పోరుతో చిట్టమూరులో పలువురు ఆయన వెంట నడిచేందుకు సిద్ధపడుతున్నట్లు సమాచారం. పార్టీలో ప్రత్యేక స్థానం కల్పించి, పదవులు కట్టబెట్టి,తమ ప్రాంత అభివృద్ధికి సహకరించిన వెలగపల్లితో ప్రయాణం సాగిస్తారన్న చర్చ జరుగుతోంది. ఒక ఒరలో రెండు కత్తులు ఇమడలేవన్న సామెత చందాగా ఇప్పటికే ఆధిపత్య పోరులో ఆరోప, ప్రత్యారోపణలు, రచ్చకెక్కిన విభేదాలతో పొత్తు పొసగే అవకాశం లేక పక్క చూపులు చూసేవారు పార్టీ మారే అవకాశం ఉందన్న వాదనలకు బలం చేకూరుస్తోంది. మరోవైపు అసమ్మతి నేతలంతా ఆదివారం రహస్య సమావేశాన్ని నిర్వహించి తదుపరి కార్యాచరణ ఏవిధంగా ఉండాలన్న దానిపై సమాలోచనలు చేపట్టారన్న విషయం చర్చనీయాంశమైంది.

**తెదేపాలో చాప కింద నీరులా అసమ్మతి.**




తెలుగుదేశం పార్టీ గూడూరు ఇన్చార్జిగా డాక్టర్ పాశిం సునీల్ కుమార్ నియోజకవర్గంలోని చిట్టమూరుకు ప్రత్యేక స్థానం కల్పించి,నాయకులు, కార్యకర్తలకు అండగా,అభివృద్ధిలో క్రియాశీలకంగా పనిచేసి, సామాన్యుల నుండి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించి, అన్నింటా సహాయ, సహకారాలు అందిస్తున్నా స్థానిక నాయకత్వ పోకడలతో కష్టపడి పని చేసే కార్యకర్తలు, నాయకులకు సముచిత స్థానం లేకపోవడం,నాయకులలో నెలకొన్న సమన్వయ లోపంతో స్థానిక నాయకులలో అసమ్మతి చాప కింద నీరులా ఉందన్న ఆరోపణలున్నాయి. తెదేపా,జనసేన పొత్తులో ఉన్నప్పటికీ జనసేన ఎంపీ అభ్యర్థిగా వెలగపల్లి,తెలుగుదేశం పార్టీ గూడూరు అభ్యర్థి మార్పు ఉండచ్చున్న ప్రచారంతో అసమ్మతి నేతలు కొందరు సముచిత స్థానం కోసం జనసేన వైపు చూసే అవకాశాలు ఉన్నట్లు కూడా చర్చ జరుగుతుంది. ఆయా పార్టీలలో నెలకొన్న విభేదాలతో కలిసికట్టు కనికట్టుగా మారిన నేపథ్యంలో వ్యూహాత్మక ఎత్తుగడలతో బలమైన నాయకులు పవన్‌కు జై కొట్టడానికి ఉవ్విళ్లూరుతుండటంతో 2024 ఎన్నికల్లో రాజకీయాలు రసవత్తరంగా మారనున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎటువంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో వేచి చూడాల్సి ఉంది.

## కాంగ్రెస్ పార్టీ పేదల కోసమే పుట్టింది..

## కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు

## ఇంచార్జ్. చేవూరు శ్రీధర్ రెడ్డి...

## సంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. కొల్లు

## ప్రసాద్ యాదవ్...



**సంగం.మేజర్ న్యూస్.** దేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసం ఎంతో పెద్దపీట వేసిందని ఆత్మకూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చేవూరు శ్రీధర్ రెడ్డి, సంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లు ప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం వైఎస్ షర్మిల భాద్యతల స్వీకరణ కార్యక్రమంలో చేవూరు శ్రీధర్ రెడ్డి,కొల్లూరు ప్రసాద్ యాదవ్.పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూవిజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చేవూరు శ్రీధర్ రెడ్డి, సంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరు ప్రసాద్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.వైఎస్ షర్మిల రాకతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జోష్ పెరిగిందని వారు అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు ప్రారంభమయ్యాయని అన్నారు.2024 ఎన్నికల్లో కేంద్రం,రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు.



**నెల్లూరు మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని ఇస్కాన్ సిటీ నందు గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 49, 50వ డివిజన్లకు చెందిన తెలుగు యువత నగర ప్రధాన కార్యదర్శి షేక్ అల్లబక్షు, నెల్లూరు టీడీపీ నగర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గునుపాటి కిషోర్ లు, వారి మిత్రబృందం నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనీల్‌కుమార్ సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ మాట్లాడుతూ,అల్లాబక్షు, గునుపాటి కిశోర్ లు, వారి మిత్రబృందం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమం, చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి, మాకు మద్దతుగా పార్టీలో చేరినందుకు ధన్యవాదాలుతెలియజేస్తున్నానన్నారు. పార్టీలో చేరినవారికి సముచిత స్థానం కల్పిస్తామని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో ప్రతిఒక్కరికీ అండగా వుంటామన్నారు. 2024 వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో కైఫ్, అబ్దుల్, సలీం, హమీద్, కిరణ్, ప్రభుదాస్, కావలి గోవిందరావు, జాన్ వెస్లీ, తదితరులు వున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు వందవాశి రంగా, తాళ్ళూరు రాము, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# మరలా వైయస్సార్సీపీ నే అధికారంలోకి రావాలి : పామంజి దుర్గ



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:** తోటపల్లి గూడూరు మండలం కోడూరు గ్రామపంచాయతీకి చెందిన వైఎస్ఆర్సిపి వీరాభిమాని పామంజి దుర్గారావు ఆదివారం తన మనసులోని మాటను వెల్లడించాడు.వైయస్సార్ సిపి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి కోసం చేస్తున్న కృషి అదే విధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో రాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కంటే సర్వేపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో గుర్తింపు తెచ్చే విధంగా కృషి చేయడాన్ని అభినందించారు.రాజకీయాలకతీతంగా ఆయన అందరికీ అందుబాటులో ఉన్నాడని తెలిపారు.2024 ఎన్నికల్లో సమిష్టిగా అందరము కలిసి వైఎస్ఆర్సిపిని తిరిగి అధికారంలోకి తీసుకొచ్చే విధంగా పనిచేయాలని అన్ని వర్గాలకు విజ్ఞప్తి చేశారు.

## ఈ ప్రభుత్వంలో సమస్యలు పరిష్కారం కావా,- జనసేన జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్‌రెడ్డి.

**నెల్లూరు మేజర్ న్యూస్:** వైసీపీ ప్రభుత్వంలో ప్రజా సమస్యలు పరిష్కారం కావా అని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి ప్రశ్నించారు. శనివారం 48వ డివిజన్ పరిధిలోని వీబీఎస్ కళ్యాణ మండపం, పాత మున్సిపల్ కార్యాలయం ప్రాంతాల్లో జనం కోసం జనసేన కార్యక్రమం, బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్ర మాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ఎక్కడ చూసినా దోమలు విజృంభిస్తున్నాయన్నారు. కనీసం ఫాగింగ్ చేసే పరిస్థితి కనిపించడం లేదన్నారు. మురుగు కాలువల్లో మురుగు కదలకపోవడంతో దుర్గంధం వెదజల్లుతుందన్నారు. దీంతోఅంటురోగాలు ప్రబలి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తొలుత ఆయన జనసైనికులు, టీడీపీ నేతలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. మరికొద్ది రోజుల్లోనే జనసేన,టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు కాబోతు ందని, ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రజా సమస్యలన్నీ పరిష్కారమ వుతాయని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, జిల్లా కార్యదర్శి



షేక్ అలియా, జనసేన డివిజన్ ఇన్‌చార్జి సురేష్, టీడీపీ డివిజన్ ఇన్‌చార్జి పెంచలయ్య, నగర ప్రధాన కార్యదర్శి కంతర్ , నగర డివిజన్ ఇంచార్జులు అజయ్ బాబు, జీవన్ , సాయి మోహన్ , శ్రీకాంత్ , భీమయ్య , శేషయ్య , సుమంత్ , హర్ష , తేజ తదితరులు పాల్గొన్నారు.

# నూతన సచివాలభవనాలు ప్రారంభం.

**ఉదయగిరి మేజర్ న్యూస్.** కృష్ణంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం రైతు భరోసా కేంద్రం విలేజ్ క్లినిక్ భవనాలను వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యామే గేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను తీర్చిదిద్దారన్నారు సచివాల వ్యవస్థతో గ్రామంలో సమస్యలను వెనువెంటనే తీర్చుకునేందుకు వెసులుబాటు ఉందన్నారు గత ప్రభుత్వంలో సామాన్యుడికి జన్మభూమి కమిటీల పేరుతో నాన్న యాగి చేసే వారన్నారు. 2024లో జరిగే ఎన్నికలు పేదవానికి పెత్తందానికి మధ్య జరిగే వ న్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో మరల జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు పేదవానికి ప్రభుత్వ పథకాలు అందాలన్నా సంక్షేమ పథకాలు కొనసాగాలన్న ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నానుపంటి ఓబుల్ రెడ్డి జడ్పిటిసి సభ్యులు



మూడు రామాంజనేయులు సర్పంచులు అక్కి ప్రమీల ముటుకుంద లక్ష్మీనారాయణ వీళ్ళ కోఆప్షన్ సభ్యులు గాజులు తాగిద్దీన్ మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి మూల సుబ్బారెడ్డి అక్కి భాస్కర్ రెడ్డి కొండ్రెడ్డి వీరారెడ్డి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

# డీసీపల్లిలో అగ్ని ప్రమాదం

### 12 పూరి గుడిసెలు దగ్ధం

### లక్షల రూపాయలు ఆస్తి నష్టం

### వీధిన పడ్డ వలస కూలీలు

**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలోని డిసి పల్లి గ్రామంలో శనివారం రాత్రి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ షార్ట్సర్క్యూట్ కారణంగా స్థానికులు తెలుపుతున్నారు. ఈ అగ్ని ప్రమాదంలో దాదాపుగా 12 పూరి గుడిసెలు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఫలితంగా ఆ కుటుంబాలకు లక్ష రూపాయల్లో ఆస్తి నష్టం సంభవించింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఆ గుడిసెల్లోని నిత్యవసర వస్తువులు కూడా బయటకు తెచ్చుకోలేని పరిస్థితి ఏర్పడింది. నిత్యవసర సరుకులతో పాటు బట్టలు, నగదు బంగారు అగ్ని ప్రమాదంలో కాలి బూడిద అయ్యాయి. ఈ పరిస్థితి పొగాకు పంటకు అవసరమైన సామాగ్రిని అందజేసేందుకు వచ్చిన వలస కూలీలకు ఏర్పడింది. ప్రమాదం జరిగిన వెంటనే అగ్నిమాపక



కేంద్రానికి సమాచారం అందించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో ఆత్మకూర్ ఆర్డీవో పద్మావతి సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ మేరకు బాధితులను అటు బోర్డ్ అధికారులు కానీ ఇటు ప్రభుత్వం గానీ ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఎమ్మెల్యే రామిరెడ్డి అవినీతి బట్టబయలు చేస్తా



### అధిష్టాన నిర్ణయాన్ని శిరసా వహించి కావలిలో టిడిపిని అఖండ మెజారిటీతో గెలిపిస్తా మాలేపాటి.

**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఆదివారం నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ మాలేపాటి సుబ్బనాయుడు ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడుతూ, దోపిడీ తప్ప అభివృద్ధి చేతగాని పరిపాలన నిర్వహిస్తున్న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డిపై ధ్వజమెత్తారు. కావలి నియోజకవర్గంలో ఏదైనా ఒక్క శాశ్వత అభివృద్ధి పనిచేశారా.. అంటూ ఎమ్మెల్యేని నిలదీశారు. కావలిలో భారీ అవినీతి జరుగుతోందని, స్వయానా ఎమ్మెల్యేనే ముఖ్య కారకుడని కావలిని దోచుకు తింటున్నారని తెలియజేశారు. ఎమ్మెల్యే అవినీతి, అక్రమాలను ఆధారాలతో సహా బట్టబయలు చేస్తానని పత్రిక విలేకరుల సమక్షంలో మాట్లాడారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కావలి సీటుపై పలు ఊహాగానాలు రేకెత్తుతున్నాయని అవన్నీ కేవలం కల్పితాలేనని, తానుకూడా చంద్రబాబు నాయుడుని కలిసి మాట్లాడడం జరిగిందని, అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా శిరసా వహించి కావలిలో తెలుగుదేశం పార్టీ భారీ మెజారిటీతో గెలుపొందేవిధంగా తగు చర్యలు చేపడతానని తెలిపారు. తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా తెలుగు తమ్ముళ్లు పనిచేస్తున్నారని, చిన్న కుటుంబంలోనే మనస్పర్ధలు ఉంటాయని, ఇంత పెద్ద తెలుగుదేశం పార్టీ అనే కుటుంబంలో చిన్న చిన్న సమస్యలు సాధారణంగానే ఉంటాయని, అవి తాత్కాలికమే అంటూ, ఏది ఏమైనా రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఒక్కతాటిపై నడిచి అఖండ మెజారిటీ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## శ్రీ శ్రీ పోలేరమ్మ గ్రామ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే రామిరెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి రూరల్ మండలం లింగంగుంట గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ పోలేరమ్మ గ్రామ మహోత్సవంలో ఆదివారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ఆప్కాబ్ చైర్మన్ కొండూరు అనిల్ బాబు పాల్గొనడానికి వచ్చిన వారికి గ్రామ ప్రజలు మరియు వైఎస్ఆర్సిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం పోలేరమ్మ వారి పొంగల్ లో పాల్గొని టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కుమార్ రెడ్డిని తన అభిమాన నాయకుడు రావడం చాలా సంతోషం చాలా సంతోషంగా ఉందని, గ్రామంలోనే పెద్ద ఎత్తున మహిళలు ,ప్రజలు, యువత ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డికి హారతులు పట్టి స్వాగతం పలికారు. అనంతరం అక్కడి వారితో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, లింగంగుంట గ్రామానికి ఎప్పుడు ఏ సమస్య వచ్చినా నేను ముందుంటానని తమ దృష్టికి తీసుకురావాలని తెలియడంతో స్థానికులు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ప్రసాద్ యాదవ్ మాజీ జడ్పిటిసి కందుల శ్రీనివాసులు, శేఖర్, సురేష్, బ్రహ్మానందం మరియు గ్రామ ప్రజలు ,వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కావ్య కృష్ణారెడ్డి ని కలిసిన కావలి మత్సకారులు.





**కావలి మేజర్ న్యూస్ :**కావలి రూరల్ మండలంలోని పలు మత్సకార గ్రామాలకు నాయకులు ఆదివారం కావలి తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రముఖ పారిశ్రామిక కావ్య కృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కావలి సముద్ర ప్రాంతాలు ఉన్న మత్స్యకారులు తమ మద్దతును కావ్య కృష్ణారెడ్డికి తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, మీ వెంటే మేము నడుస్తామని ,మా పూర్తి సహకారం మీకు అందిస్తామని మత్స్యకార నాయకులు కృష్ణారెడ్డికి హామీ ఇచ్చారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఎల్లప్పుడూ మీ కొరకు నేను అందుబాటులో ఉంటూ మా సహాయ, సహకారాలు కూడా మీకు ఎల్లప్పుడూ ఉంటాయని కావ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కంగారి రామకృష్ణ, నరసింహ, హరికృష్ణ, చంద్ర ,దుర్గయ్య తదితర మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయిలో క్రీడలలో కావలికి గుర్తింపు తేవాలి కావ్య కృష్ణారెడ్డి.





**కావలి మేజర్ న్యూస్:** గత వారం రోజులుగా కావలి పట్టణంలో ఇందిరానగర్ యువత ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ పోటీలు ఆదివారానికి ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య కృష్ణారెడ్డిని క్రీడాకారులు నిర్వాహకులు వారిని ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, క్రీడల్లో జాతీయస్థాయిలో కావలికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆయన తెలిపారు. క్రీడలు యువతకు మానసిక ఉల్లాసానికి, శారీరకంగా ధృవపడేందుకు, క్రీడలకు ఎలాంటి సమస్యలు అయినా సులువుగా అధిగమించగల శక్తి ఉందని తెలిపారు. అనంతరం మొదటి బహుమతి 30 వేల రూపాయలు కేసి పిడి లేమన్స్ రెండో బహుమతి 20,000 11 కేకేఆర్ లెవెల్స్ నాలుగో బహుమతి, 5000 కింగ్స్ టీమ్స్ లు గెలుపు పొందాయి టీమ్ మెంబర్ కు ముఖ్యఅతిథిగా హాజరైన కావ్య కృష్ణారెడ్డి నగదు బహుమతులను మరియు షీల్డ్ ను అందజేశారు.

## జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ ను కలిసిన సిద్దు కార్య నిర్వహణ కమిటీ సభ్యునిగా సిద్దు నియామకం



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో పవన్ కళ్యాణ్ అభిమానిగా గత కొన్ని సంవత్సరంల నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ కావలి నియోజకవర్గ ప్రజలకు సుపరిచితుడుగా ఉంటూ నిస్వార్ధంగా సేవలు అందిస్తున్న సిద్దు ని నాదెండ్ల మనోహర్ అభినందించారు. 2024 ఎన్నికల్లో గెలిపి లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కావలి నియోజక వర్గ జనసేన నాయకులు సిద్దు జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ని మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలోఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ కార్యక్రమాల గురించి జనసేన పార్టీ బలోపేతం గురించి చర్చించారు. వచ్చే ఎన్నికల్లో జనసేన టిడిపి కలిసి పోటీ చేసేందుకు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు

## జే.వి.వి.ఆధ్వర్యంలో దివ్యాంగులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ.

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్ .** గూడూరు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నీలేష్ పుట్టిన రోజు సందర్భంగా చెంచునారాయణ దాతృత్వంలో దివ్యాంగులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ చేశారు. జే.వి.వి. అధ్యక్షులు వేగూరురాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ చెంచునారాయణ తన కుమారుని జన్మదినవేడుకలు కుటుంబ సభ్యులతో కాకుండా దివ్యాంగులను ఆదుకోవాలనే ఆలోచనతో ప్రోగ్రాం కి దాతగా వ్యవహరించినందుకు వారిని అభినందిస్తున్నానని తెలిపారు. జే.వి.వి. ఆద్వర్యంలో ప్రతి నెల మూడవ ఆదివారం దివ్యాంగులకు కూరగాయలు మరియు గుడ్లు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని .వారికి కొద్దిగానైనా ఆసరాగా నిలుస్తున్నందుకు సొంతోషిస్తున్నామని తెలిపారు..ఈ కార్యక్రమంలో వేగూరు రాజేంద్రప్రసాద్, చెంచునారాయణ, గుర్రం విజయ్ బాబు, రామమోహన్, పురుషోత్తమ రావు, సుబ్రహ్మణ్యం,



మురళీసింగ్, మధు, సుబ్బారావు , రాజేష్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యకు ఆదివాసీల సైకిల్ యాత్రను జెండా ఊపి ప్రారంభించిన వి.పి.ఆర్



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)** నెల్లూరు వైసీపీ ఎంపీ అభ్యర్థి, జిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆదివాసీల సైకిల్ యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో శ్రీశైలం నుంచి కన్యాకుమారికి చేపట్టిన సైకిల్ యాత్ర నెల్లూరు పట్టణానికి చేరుకున్న ఈ సందర్భంగా శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారిని ఆయన నివాసంలో సైకిల్ యాత్రికులు కలుసుకున్నారు. ఈ సందర్భంగా యాత్ర విశేషాలను నిర్వాహకులు వంశీధర్‌ని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆదివాసీల సైకిల్ యాత్ర అయోధ్యకు చేరుకుంటుందని ఆయన అన్నారు. ఈ యాత్ర ద్వారా ఆరోగ్యకరమైన చిన్నారులను తయారు చేయడమే తమ ఉద్దేశమని చెప్పారు. ప్రతి ఒక్కరూ క్షేమంగా యాత్రను చేపట్టాలని వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారు అన్నారు. యాత్ర దిగ్విజయంగా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా వారికి ఆర్థిక సహాయం చేశారు. చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం జెండా ఊపి సైకిల్ యాత్రను ప్రారంభించారు.

# ఫిబ్రవరి 10న మాదిగల యుద్ధభేరి మహాసభ

## - సీమాంధ్ర ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పందింటి సుబ్బయ్య



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్ )**మాదిగలకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలన్న ప్రధాన లక్ష్యంతో నెల్లూరు జిల్లా కేంద్రంలోని నర్తకి సెంటర్లో ఫిబ్రవరి 10న మాదిగల యుద్ధభేరి మహాసభను నిర్వహిస్తున్నట్లు సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పందింటి సుబ్బయ్య మాదిగ పేర్కొన్నారు. సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవనంలో జరిగిన మాదిగల ఆత్మీయ సమావేశంను ఆదివారం నిర్వహించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ మాదిగలను ఓటు బ్యాంకుగా మాత్రమే ప్రస్తుత రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని, తమ వాటా ప్రకారం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ స్థానాలను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మాదిగలకు ఎవరైతే సీట్లు కేటాయిస్తారో వారికే మాదిగల అంతా అండగా ఉంటారని ప్రకటించారు. మాదిగల యుద్ధభేరి మహాసభకు పెద్ద ఎత్తున జిల్లాలోని మాదిగలందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కుడుముల సుబ్బారావు, బద్దేపూడి పూడి రవీంద్ర, పలిగిల చిన్నయ్య, బద్దెపూడి వెంకట్రావు, తాటిపర్తి రఘు, మల్లిఖార్జున, కామేష్, సిత్తారి రత్నయ్, కోంగి శ్రీను వాస్, హరి, చంటి, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు నిలుపుకోవడమే జగనన్న నైజం





## -విజయీభవయాత్రలో ఎమ్మెల్యే మేకపాటి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రజలకిచ్చిన హామీలు నిలబెట్టుకోవడమే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నైజమని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం విజయీభవయాత్రలో భాగంగా విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు మండలంలో పర్యటించారు. పలుగ్రామాల ప్రజలకోరికమేరకు ఉప ఎన్నికలసందర్భంగా ఇచ్చిన హామీమేరకు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు మండలం రామస్వామిపల్లినుండి వింజమూరు మండలం నల్లగొండ్ల వరకు రోడ్డు నిర్మాణం, మధ్యలో బొగ్గేరుపై కాజ్‌వే నిర్మాణపనులు 9.33కోట్ల రూపాయలతో జరిగేలా ఆయన పనులను ప్రారంభించారు. గండ్లవేడులోని ఎస్‌సికాలనీలో 12లక్షలరూపాయలతో సిమెంటురోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన గావించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఈరోడ్డు, కాజ్‌వే ప్రజల దశాబ్దాల కల అని, దాన్ని నెరవేర్చుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఉప ఎన్నికల సందర్భంగా తాను ఇచ్చిన హామీమేరకు నెరవేరుస్తున్నానన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి అనేక పథకాలు రూపొందించి అమలుచేస్తూ అత్యంత ప్రయోజనం కల్గించడంతో అందరూ సంతోషంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. విద్య,వైద్యరంగంలో అనేక మార్పులు తెచ్చారని, అనేక వ్యవస్థలు, సంస్కరనణల ద్వారా ముఖ్యమంత్రి ప్రజలకు పాలన చేరువచేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వం ఒక ప్రాంతానికే అభివృద్ధి జరిగేలా అమరావతికి 5లక్షల కోట్లు అవసరమన్నారని, ఇలా ఒక ప్రాంతం అభివృద్ధి చెందితే ప్రజలకు ఏం మేలు జరుగుతుందని ఆయన ప్రశ్నించారు. రైతుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలు ముఖ్యమంత్రి పరిష్కరించారని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మండల జెడ్పిటిసి మెంబర్ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, ఆత్మకూరు సిండికేట్‌రైతుసేవాసహకారసంఘ చైర్మెన్ సానా వేణుగోపాల్‌రెడ్డి, పలువురు మండల, ఆయా గ్రామాల వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీబీసీ ఛైర్మన్ సాయి కృష్ణ యాచేంద్ర ని పరామర్శించిన వి.పి.ఆర్



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, నెల్లూరు ఎంపీ అభ్యర్థి, రాజ్య సభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎస్వీబీసీ ఛైర్మన్, వెంకటగిరి రాజులు సాయి కృష్ణ యాచేంద్ర ని ఈ రోజు పరామర్శించారు. ఈ నేపథ్యంలో శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెంకటగిరికి వెళ్లి సాయి కృష్ణ యాచేంద్ర ని పరామర్శించారు. ఆయన యోగక్షేమాలు తెలుసుకుని ఆరోగ్య వివరాలపై ఆరా తీశారు. యాచేంద్ర కి భగవంతుడి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం వెంకటగిరి కోట అంతా కలియదిరిగారు. వి.పి.ఆర్ వెంట పార్టీ జిల్లా ట్రెజరర్ కాటంరెడ్డి రవీంద్రరెడ్డిగారు, వైసీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

# క్రేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

## - డిప్యూటీ కమిషనర్ చెన్నుడు



**నెల్లూరు (మేజర్ న్యూస్)** 'వికసిత భారత సంకల్పం యాత్ర" కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులందరికీ పథకాలు వర్తింపజేయాలని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు నగరపాలక, సచివాలయం సిబ్బందికి సూచించారు. స్థానిక వేదాయపాలెం రిలయన్స్ ట్రెండ్స్ సమీపంలో, లెక్చరర్స్ కాలనీలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ప్రచార వాహనం, శిబిరాల ద్వారా అవగాహనా క్యాంపులను ఆదివారం నిర్వహించారు. క్యాంపులలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం, అవగాహన, అర్హులైన వారికి రిజిస్ట్రేషన్, ఆధార్ అప్డేట్, పి.ఎమ్ స్వనిధి పథకం, ముద్ర లోన్, బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలు తదితర అంశాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పించామని డిప్యూటీ కమిషనర్ తెలిపారు. కేంద్ర సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులు తమ వ్యక్తిగత అనుభవాలను క్యాంపుల ద్వారా పంచుకున్నారని వెల్లడించారు. స్వాగత కమిటీ, ఉత్సవ కమిటీ, కల్చరల్ కమిటీలను ఏర్పాటు చేసి ఆయా బృందాల ఆధ్వర్యంలో ఈనెల 25 వ తేదీ వరకు నగర పాలక సంస్థ పరిధిలోని ప్రాంతాల్లో శిబిరాలను ఏర్పాటు చేసి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై పరిపూర్ణమైన అవగాహన కల్పించి, అర్హులందరికీ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ కమిషనర్ వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో వికసిత్ భారత సంకల్ప యాత్రా కన్వీనర్లు,నగర పాలక సంస్థ సెక్రటరీ హేమావతి, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, నగర పాలక సంస్థ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.